www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 5 ఏప్రిల్ 2023

రైతు బజార్ల ద్వారా ఆర్గానిక్ కూరగాయలు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఉన్న రైతు బజార్ల ద్వారా ఆర్గానిక్ కాయగూరలు, పండ్లు, ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ రైతు బజార్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో భీమవరం, పాలకొల్లు, నరసాపురంలో ఉన్న రైతు బజార్లు వారంలో ఏడు రోజులు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చూడాలని, రైతు బజార్‌లో ఆర్గానిక్ కూరగాయలు, పండ్లు, ప్రొవిజన్ స్టోర్స్, వర్మీ కంపోస్ట్, జీవామృతం వంటివి అందుబాటులో ఉండే విధంగా స్టాల్స్ వచ్చే పది రోజుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఏడు మినీరైతు బజార్లను కూడా వినియోగంలోకి తెచ్చేవిధంగా అవసరమైన మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు కె.సునీల్‌కుమార్, ఉద్యానవన శాఖ ఎడి దుర్గేష్ పాల్గొన్నారు.

డిసిసిబి.. దొంగాట..!

సహకార సంఘాలకు షేర్ క్యాపిటల్‌పై వడ్డీ చెల్లింపు నిల్

ఉన్నతాధికారుల ఆదేశాలు పట్టించుకోని వైనం

సంఘాల షేర్ క్యాపిటల్ ధనం దాదాపు రూ.1275 కోట్లు

ఇవ్వాల్సిన వడ్డీ బకాయి సుమారు రూ.70 కోట్లు

బకాయిలు ఇవ్వకుండా వడ్డీరాయితీ వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి

జిల్లా సహకార కార్యాలయ అధికారులకు కనీస సమాచారం కరువు

నిరంకుశంగా వ్యవహరిస్తున్న డిసిసిబి అధికారులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సహకార సంఘాలతో డిసిసిబి (జిల్లా సహకార కేంద్ర బ్యాంకు) దొంగాట ఆడుతోంది. సహకార సంఘాలకు షేర్‌ధనంపై ఇవ్వాల్సిన డివిడెంట్ లేక వడ్డీ సొమ్మును 2010 నుంచి ఇప్పటి వరకూ చెల్లించకుండా 2013 మధ్యకాలంలో ఇచ్చిన వడ్డీరాయితీ సొమ్ము వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా సహకార కార్యాలయానికి కనీసం సమాచారం ఇవ్వని పరిస్థితి నెలకొంది. నిరంకుశ ధోరణిలో ముందుకు సాగుతున్న డిసిసిబి తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

జిల్లాలో 258 సహకార సంఘాలున్నాయి. ఈ సహకార సంఘాల్లో అప్పులు తీసుకుని రైతుల నుంచి పది శాతం షేర్ క్యాపిటల్‌గా వసూలు చేస్తారు. ఈ సొమ్మును జిల్లా సహకార కేంద్రబ్యాంకు(డిసిసిబి)కు సహకార సంఘాలు చెల్లిస్తాయి. నిబంధనల ప్రకారం షేర్‌క్యాపిటల్ సొమ్ముపై డివిడెంట్ గానీ, లేదా ఆరుశాతం వడ్డీగానీ చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ ఏడాదిలో చెల్లించకపోతే ఆడిట్‌లో అందుకు సంబంధించిన వివరాలను పొందుపరచాలని సైతం అదేశాలున్నాయి. 2010 నుంచి ఇప్పటి వరకూ జిల్లాలోని సహకార సంఘాలకు డిసిసిబి డివిడెంట్ రూపంలోగానీ, వడ్డీరూపంలోగానీ ఒక్కరూపాయి చెల్లించలేదు. 2010-11 నుంచి 2021-22 వరకూ షేర్‌క్యాపిటల్ కింద సహకార సంఘాల నుంచి డిసిసిబికి వెళ్లిన సొమ్ము దాదాపు రూ.1275 కోట్ల వరకూ ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ సొమ్ముకు ఇప్పటి వరకూ లెక్కిస్తే రూ.76 కోట్ల వరకూ వడ్డీరూపంలో సహకార సంఘాలకు రావాల్సి ఉందని తెలుస్తోంది. 2010 నుంచి 2022 కాలంలో మొత్తం వడ్డీ రూపంలో సహకార సంఘాలకు రూ.76 కోట్లు రావాల్సి ఉండగా డిసిసిబి నుంచి కేవలం రూ.ఆరు కోట్ల వరకు మాత్రమే ఇచ్చినట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన ఆరుశాతం వడ్డీలో డిసిసిబి ఇచ్చిన సొమ్ము ఒక్కశాతం కంటే తక్కువగానే ఉంది. ఏదో కంటితుడుపుచర్యగా మాత్రమే ఇచ్చినట్లు అర్థమవుతోంది. షేర్ క్యాపిటల్‌పై డివిడెంట్‌గానీ, వడ్డీగానీ రాకపోవడంతో ఆర్థికంగా సహకార సంఘాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. సహకార సంఘాలకు ఇవ్వాల్సిన షేర్‌క్యాపిటల్‌పై ఇవ్వాల్సిన వడ్డీ చెల్లించకుండా 2010-13 మధ్యకాలంలో సహకార సంఘాల్లోని రైతులకు చెల్లించిన వడ్డీరాయితీ సొమ్ము ఆరు శాతాన్ని తిరిగి ఇవ్వాలని డిసిసిబి ఉత్తర్వులు ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. డిసిసిబి తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఈ విధంగా వ్యవహరిస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

వడ్డీరాయితీ మినహాయించుకున్న ఇంకా రూ.40కోట్లుబకాయి

2010-13 మధ్య జిల్లాలోని సహకార సంఘాల్లో అప్పులు తీసుకున్న రైతులకు డిసిసిబి ఇచ్చిన ఆరుశాతం వడ్డీ రాయితీ సొమ్ము రూ.27.51 కోట్లు మాత్రమే. కానీ సహకార సంఘాలకు షేర్‌క్యాపిటల్‌పై ఇవ్వాల్సిన వడ్డీ ఇంకా రూ.70 కోట్ల వరకూ ఉంది. ప్రభుత్వం వడ్డీ రాయితీ సొమ్ము ఇవ్వలేదన్న నెపంతో తిరిగి ఇవ్వాలని సహకార సంఘాలపై డిసిసిబి ఒత్తిడి తెస్తోంది. షేర్‌క్యాపిటల్‌పై సహకార సంఘాలకు రావాల్సిన వడ్డీ బకాయిల్లో సంఘాలకు ఇచ్చిన వడ్డీరాయితీ సొమ్ము రూ.27.51 కోట్లు మినహాయించుకున్నా ఇంకా సహకార సంఘాలకు దాదాపు రూ.40 కోట్లు డిసిసిబి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లెక్కలేమీ చెప్పకుండా వడ్డీరాయితీ సొమ్ము చెల్లించాలంటూ సహకార సంఘాలతో డిసిసిబి దొంగాట ఆడటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సహకార సంఘాల పర్యవేక్షణకు జిల్లా సహకార కార్యాలయం ఉంది. ఇక్కడ అధికారులకు కూడా డిసిసిబి కనీస సమాచారం ఇవ్వకుండా ముందుకు సాగుతోంది. నాబార్డు, ఆప్కాబ్ సంస్థలకు సమాచారం ఇచ్చారో లేదో కూడా తెలియని పరిస్థితి. వడ్డీరాయితీ సొమ్మును సహకార సంఘాలు చెల్లిస్తే భవిష్యత్‌లో అన్నిరకాలుగా ఆడిట్‌లో ఇబ్బందులు తప్పవన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల కాలంలో డిసిసిబి అధికారులు నిరంకుశ ధోరణి మరింత పెరిగిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమకు నచ్చినవిధంగా ముందుకు సాగుతున్నారన్న చర్చ నడుస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు డిసిసిబిలో జరుగుతున్న పరిణామాలపై దృష్టిసారించాలని అంతా కోరుతున్నారు.

CIRCULAR MEMORANDUM OF THE COMMISSIONER FOR COOPERATION AND REGISTRAR OF COOPERATIVE SOCIETIES, ANDHRA PRADESH, GUNTUR

Rc.No.13034/17/2022/PACS-I. Dt.01/06/2022

Sub: Cooperation Department - Cooperative Credit Societies (CCS) - Payment of Dividend/ minimum interest on the Share Capital by DCCBs - Statutory obligation to pay minimum dividend/ interest on paid up share capital as per Rule 36(5)(d) of the APCS Rules 1964 - Instructions - Issued.

&&&&&

During the course of discussions with the representatives of PACS Employees Unions, in the O/o the Secretary to Govt (Cooperation & Marketing), the representatives of the Unions raised that DCCBs are not paying dividend on the share capital even though they are getting profits. The Managing Director, APCOB reported that APCOB is paying dividend to the DCCBs @6% on the paid up capital.

2. As you are aware that Rule 36(5) (d) of the APCS Rules, 1964 specifies that ***"every society shall pay a dividend or interest which is not less than 6% per annum on paid share Capital every year. If, for any reasons this interest or dividend is not paid, it shall be pointed out in audit, inspection or inquiry, and a provision shall be made to carry forward the amount for the subsequent year."*** Thus, it means every society has to pay either dividend or interest not less than @6% on paid up Share Capital and it is a statutory obligation on the part of the society.

3. The Government exempted the Credit Cooperatives i.e. PACSs, DCCBs and APCOB from the operation of Rule 36(5)(d) of the APCS Rules, 1964 for the years from 2004-2005 to 2010-2011 as most of the DCCBs in the State are in accumulated losses and their financial health is not improved and further the exemption to operate the provision under Rule 36(5)(d) is not extended beyond 2011-2012.

4. It is reported that in the recent past, most of the DCCBs have been earning profits, thereby wiped out their accumulated losses and recording net profits. Even though the DCCBs are in profits, they are not paying the dividend or interest to the PACSs on their Share Capital as prescribed at Rule 36(5) (d) of APCS Rules 1964 by putting PACS at loss to such extent.

5. Therefore, the DCCBs shall adhere to the following instructions for implementation of the Rule.36(5)d) of the APCS Rules, 1964.

i. All the DCCBs shall take action for declaring dividend not less than @6% on paid up share capital each year in case the DCCB earned a profit to pay the dividend.

ii. In case any DCCB, is not able to declare dividend @ of atleast 6% on paid up share capital for some reason or the other, it should be ensured that the DCCB shall pay minimum interest of not less than 6% on the paid up share capital subscribed by the members.

iii. In case any DCCB for some reason or the other is not able to comply with the above two requirements, it shall be ensured that minimum interest on the share capital at the rate of 6% is calculated by showing interest as expenditure and amount payable under Sundry Creditors.

2022లో షేర్‌క్యాపిటల్‌పై ఆరుశాతం వడ్డీ సహకార సంఘాలకు ఇవ్వాలంటూ పై జారీచేసిన ఉత్తర్వుల కాపీ

సమస్యను ప్రభుత్వానికి వివరిస్తా

టి.ప్రవీణ, జిల్లా సహకార కార్యాలయ అధికారి

వడ్డీ రాయితీ సొమ్ము వెనక్కి ఇవ్వాలన్న డిసిసిబి నిర్ణయంపై జిల్లా సహకార కార్యాలయ అధికారిని 'ప్రజాశక్తి' వివరణకోరగా డిసిసిబి నుంచి తమ కార్యాలయానికి ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. దీనిపై స్పందనలోనూ ఫిర్యాదు వచ్చిందని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అదేవిధంగా షేర్‌క్యాపిటల్ వడ్డీపైనా డిసిసిబిని అడుగుతామన్నారు.

ఫిష్ ఆంధ్రా యూనిట్ల ఏర్పాటు వేగవంతం చేయాలి

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్స్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ల ఏర్పాటుపై సమీక్షించారు. ఫిష్ ఆంధ్ర స్టాల్స్ పెట్టుకున్న వారు దానిలో ఫుడ్ ప్రాసెసింగ్ చేస్తే 35 శాతం రాయితీ కల్పిస్తామని తెలిపారు. ఇప్పటికే గుర్తించిన లబ్ధిదారులకు రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఫిష్ అవుట్‌లెట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో గుర్తించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఒక్కొక్కటి రూ.లక్ష విలువగల 245 ఫిష్ అవుట్ లెట్లలో 120 ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రూ.పది లక్షల విలువైన యూనిట్లు 13 గుర్తించారని, రూ.20 లక్షల విలువగల యూనిట్లు నాలుగు గుర్తించారని వీటిని త్వరితగతిన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిష్ కియోస్కీలు, టూ వీలర్స్ యూనిట్లు, త్రీవీలర్ యూనిట్లు, ఆక్వా ల్యాబ్ పెట్టుకునే వారిని గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ, హార్టికల్చర్ ఎడి ఎ.దుర్గేష్, మత్స్యశాఖ ఎడి లు రాజ్‌కుమార్, ఆనందరావు, ఎఫ్‌డిఒలు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

ఓర్వలేకే వైసిపిపై విమర్శలు : మోషేన్‌రాజు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

వైసిపి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, వైసిపి ప్రజల ప్రభుత్వమని శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం - నరసాపురం రహదారి గునుపూడి సౌత్‌డ్రెయిన్‌పై తాడేరు వంతెన నిర్మాణానికి మంగళవారం కొయ్యే మోషేన్ రాజు, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోషేన్‌రాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వంతెన నిర్మాణం సంతోషదాయకమన్నారు. 20 గ్రామాలను అనుసంధానం చేసే ప్రధాన రహదారిలో సుమారు రూ.రెండు కోట్ల 30 లక్షలతో తాడేరు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన శుభపరిణామమన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఉచిత పథకాలిస్తుందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా యని, కానీ ప్రజలు ప్రభుత్వానికి పనుల రూపంలో డబ్బులు చెల్లిస్తున్నారని, ప్రభుత్వం తిరిగి ఆ డబ్బును పేద ప్రజల అభివృద్ధికి ఖర్చు చేస్తుంటే ప్రతిపక్షాలు ఎందుకు గగ్గోలు పెడుతున్నాయో అర్థం కావడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీనివాస్ మాట్లాడు తూ తాడేరు వంతెనకు తొమ్మిదిసార్లు టెండర్లు పిలిచినా ముందుకు ఎవ్వరూ రాలేదని, రూ.కోటీ 90 లక్షలతో మొదట టెండర్ పిలిచామని, ఇప్పుడు రూ.రెండు కోట్ల 30 లక్షలతో భీమవరం - నరసాపురం ప్రధాన రహదారికి వెళ్లే తాడేరు వంతెనకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్‌పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, ఎఎంసి మాజీఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మున్సి పల్ కమిషనర్ ఎం.శివరామకృష్ణ, తహశీల్దార్ రవికు మార్, ఆర్అండ్‌బి అధికారి రామరాజు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న మోషేన్‌రాజు, గ్రంధి శ్రీనివాస్

విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి - తణుకురూరల్

న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని తణుకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూరంపూడి కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నరేంద్ర సెంటర్‌లోని బార్ అసోసియేషన్ హాలు వద్ద ఢిల్లీలో న్యాయవాది వీరేంద్ర నర్వాల్‌పై హత్య, రాజమండ్రి లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు, న్యాయవాది దుగ్గిరాల శుభాష్‌పై పోలీసుల అమానుష దాడికి నిరసనగా న్యాయవాదులు విధులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ.. న్యాయవాదులపై హత్యలు, పోలీస్ అమానుష దాడి బాధాకరమన్నారు. న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్య పౌరులకు ఇంకేమి రక్షణ ఉంటుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కెవివి.సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు సి హెచ్.నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి హెచ్.నాగార్జునదాస్, కె.జెస్‌పాల్, ఎం.మృత్యుంజయరావు, న్యాయవాదులు కామన మునిస్వామి, గొల్లపల్లి అంబేద్కర్, పొట్ల సురేష్, కలిదిండి పద్మావతి, వెన్నపు సుధాకర్, జె.వెంకటేశ్వరావు, అనుకుల రమేష్ పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తే సహించేది లేదు

ప్రజాశక్తి - యలమంచిలి

ఏనుగువానిలంక పరిధిలోని చించినాడలో ఎస్‌సి, బిసిలకు చెందిన లంకభూముల నుండి ఇసుకను బయటకు తరలిస్తే సహించేది లేదని చించినాడ గ్రామ మాజీ సర్పంచి కేతా సూర్యారావు అన్నారు. లంక భూముల నుండి తిరిగి ఇసుకను తరలించేందుకు ప్రభుత్వాధికారులు ప్రయివేటు వ్యక్తుల ద్వారా ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో గ్రామస్థులతో కలిసి ఆయన ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ, పేదలకు చెందిన లంక భూముల్లో ఇసుకను తవ్వరాదని స్వయంగా హైకోర్టు స్టే ఇచ్చినా కూడా ఇతర ప్రయివేటు యాజమాన్యాలతో అధికారులు ఇతర సర్వే నంబర్లను చూపెడుతూ.. ఇసుకను తవ్వి ఇతర మండలాల్లోని జగనన్న లే అవుట్ల పూడిక పేరుతో ఇసుకను తరలించేందుకు ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో గ్రామస్తులంతా కలసి ఆయన లంకలో ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పేదల ఆధ్వర్యంలో ఉన్న లంకభూముల్లో ఇసుకను బయటకు తరలించడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇసుకను బయటికి తరలించే ప్రక్రియను ఆపకుంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కౌరు పెద్దిరాజు, గొల్ల ఏడుకొండలు, శ్రీనివాస్, చిట్టి బాబు, తెన్నేటి స్టాలిన్, మురాలా రాజేష్, ముమ్మిడివరపు రాము, ఆంజనేయులు, తెన్నేటి శివాజీ, పల్లేరు వెంకటస్వామి, దానియేలు, నాని పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మార్కెట్ యార్డు కనుమరుగేనా..!

47 ఏళ్లుగా రైతులకు సేవలు

జిల్లా కలెక్టరేట్‌కు యార్డు స్థలం 20 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్

ఏటా వస్తున్న రూ.15 కోట్ల ఆదాయానికి గండి

ప్రభుత్వ ఉత్తర్వులను గతంలోనే నిరాకరించిన మార్కెటింగ్ శాఖ

తాజా నిర్ణయంతో ఎఎంసి అధికారుల్లో విస్మయం

ఎఎంసి ఏర్పాటు ఎక్కడ అన్నది ప్రశ్నార్థకం

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు ఒక వరం.. ఏడాది ప్రస్థానంలోనే కలెక్టరేట్‌కు శాశ్వత భవనాల ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం శుభ పరిమాణం. దీంతో జిల్లావాసులకు పాలన మరింత చేరువైంది. ఇక్కడ వరకూ బాగానే ఉన్నప్పటికీ 47 ఏళ్లపాటు అన్ని రంగాల రైతులకు అనేక సేవలందించిన భీమవరం వ్యవసాయ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టరేట్‌కు కేటాయిస్తూ ఇటీవల ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో అందరిలోనూ ఒకింత కలవరపాటు ఏర్పడింది. సుమారు రూ.వంద కోట్ల విలువైన స్థలం, ప్రతీ ఏటా రూ.15 కోట్లు ఆదాయాన్ని ఆర్జించడంతోపాటు రైతు సేవలో మమేకమైన మార్కెట్ యార్డ్ కనుమరుగు కానుండటంతో మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలోనే భీమవరం వ్యవసాయ మార్కెట్ కమిటీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. మార్కెట్ సెస్, అద్దెల రూపంలో ప్రభుత్వానికి ఏటా రూ.15 కోట్ల మేర అత్యధిక ఆదాయం తెచ్చిపెడుతోంది. ధాన్యం ఆరబెట్టుకోవడంతోపాటు అనేకరకాలుగా మార్కెట్ యార్డును వివిధ రంగాల రైతులు ఉపయోగించుకుంటున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు కోసం 1976లో అప్పటి ఎమ్మెల్యే కలిదిండి విజయనరసింహరాజు స్థలాన్ని కొనుగోలు చేయడంలో కీలక పాత్ర వహించారు. అప్పటి నుంచి ఇప్పటివరకూ మార్కెట్‌యార్డ్ అందించిన సేవలు అమోఘమని చెప్పొచ్చు. సుదీర్ఘకాలం రైతులకు సేవలందించిన మార్కెట్ యార్డ్ ఇప్పుడు కనుమరుగుకాబోతోంది. జిల్లా కలెక్టరేట్ శాశ్వత ఏర్పాటుకు భీమవరం ఎఎంసిని కేటాయిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్‌ను ఇటీవల జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం ఎఎంసి పాలకవర్గం, అధికారులు, రైతులను కలవరపాటుకు గురిచేస్తోంది. గతంలో రెవెన్యూ శాఖ మూడుచోట్ల స్థలాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికపంపింది. గునుపూడి, విస్సాకోడేరులో ప్రభుత్వ స్థలాలతోపాటు, భీమవరం మార్కెట్ యార్డును ప్రతిపాదించింది. అయితే కలెక్టరేట్‌కు అనుకూలంగా అణువుగా మార్కెట్ యార్డు ఉంటుందని భావించిన ప్రభుత్వం ఈ స్థలాన్ని కలెక్టరేట్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎఎంసి నుంచి 20 ఎకరాలు స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ప్రక్రియ ముందుకు సాగితే ఘనచరిత్ర కలిగిన మార్కెట్ యార్డ్ చరిత్రపుటల్లో ఎక్కనుండడంలో ఆశ్చర్యం లేదు.

నిరాకరించినప్పటికీ.. ఉత్తర్వులు జారీ

గతంలో మార్కెట్ యార్డును జిల్లా కలెక్టరేట్ కోసం ప్రతిపాదిస్తే ఉన్నతాధికారులు నిరాకరించారు. రైతులకు అన్ని విధాలా ఉపయోగపడే యార్డును కలెక్టరేట్‌కు ఇచ్చేది లేదని ప్రతిపాదనలను తోసిపుచ్చారు. దాదాపు రూ.వంద కోట్లు విలువైన ఆస్తిని ఇవ్వకూడదంటూ మార్కెటింగ్ శాఖ అధికారులు పట్టుదలతో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మార్కెటింగ్ శాఖ కమిషనర్, ప్రిన్సిపల్ కార్యదర్శికి భీమవరం మార్కెట్ యార్డు ఆవశ్యకతను క్షేత్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఉన్నతాధికారులు కలెక్టరేట్‌కు కేటాయించిన ఎఎంసి స్థలం ఇచ్చేది లేదన్న అభిప్రాయంతో ఉన్నారని సమాచారం. ఇదిలా ఉంటే ప్రభుత్వం మాత్రం నోటిఫికేషన్ జారీచేసి మార్కెట్‌యార్డులో 20 ఎకరాలను కేటాయించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొనడం విమర్శలకు తావిస్తుంది.

అనుకూలమే కానీ సాధ్యమేనా ..!

జిల్లా కలెక్టరేట్‌కు భీమవరం ఎఎంసి స్థలం అనువైనదని ప్రభుత్వం తేల్చింది. రవాణా సౌకర్యం ఉంది. మార్కెట్ యార్డుకు ఆనుకుని భీమవరం, తణుకు బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. నిత్యం ఆటోలు తిరుగుతుంటాయి. జిల్లా ప్రజలు కలెక్టరేట్‌కు చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఉంటుంది. ఎలాంటి ఇబ్బందులూ పడాల్సిన అవసరం లేదు. అయితే ప్రస్తుతం తాత్కాలిక భవనం నుంచి కలెక్టరేట్ పరిపాలన జరుగుతుంది. అయితే అది ఎవరికీ అందుబాటులో లేదన్నది అందరికీ తెలిసిందే. కలెక్టరేట్‌కు వెళ్లాలంటే జనం ఇబ్బందులు పడుతున్నారు. అయితే మార్కెట్‌యార్డ్‌లో మళ్లీ కలెక్టరేట్ ఏర్పాటు అన్నది సాధ్యమేనా అని అందరిలో చర్చ జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న తాత్కాలిక కలెక్టరేట్‌కు అభివృద్ధి పేరుతో రూ.ఎనిమిది కోట్ల వరకూ ఖర్చు చేశారని అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో అక్కడ అదంతా వదులుకుని మళ్లీ ఇక్కడ కొన్ని కోట్లు అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మార్కెట్‌యార్డులో కలెక్టరేట్ ఏర్పాటు సాధ్యమేనా అన్నది చర్చనీయంగా మారింది.

ఇదే మార్కెట్ యార్డు

రైతులకు విస్తృత సేవలు

మార్కెట్ యార్డ్‌లో రైతులకు వివిధ రకాల సేవలందుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడే కాకుండా మిగిలిన సమయంలో కూడా ఎఎంసి రైతులకు చేదోడువాదోడుగా ఉపయోగపడుతుంది. వేలాది టన్నుల సామర్థ్యం ఉన్న గోదాములున్నాయి. ఆక్వా మేత, ఇతర సరుకులు నిల్వ చేసుకునే వెసులుబాటు ఉంది. ఎఎంసికి అద్దె చెల్లిస్తారు. అదే యార్డులో రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి ఉపయోగించుకుంటారు. రైతు భరోసా కేంద్రాలు అక్కడ ఏర్పాటు చేశారు. తాజాగా ఎంపెడా కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న తాజానిర్ణయంతో అందరూ తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఎఎంసి ఏర్పాటు ప్రశ్నార్థకం

మార్కెట్ యార్డ్‌లోకి కలెక్టరేట్ తరలిపోతే ఎఎంసి ఎక్కడ ఏర్పాటు చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత చుట్టుపక్కల ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ నేపథ్యంలో భూమిని కొనుగోలు చేసి ఎఎంసిని ఏర్పాటు చేయాలంటే అధికారులకు కత్తిమీద సాములంటిదే. అయితే భీమవరం మున్సిపాలిటీ పరిధిలో వేండ్ర రోడ్డుకు ఆనుకుని ఉన్న జగనన్న కాలనీలో ఎఎంసి ఏర్పాటుకు స్థలాన్ని కేటాయిస్తారన్న ప్రచారం సాగుతుంది.

భీమవరాన్ని మరింత అభివృద్ధి చేద్దాం

భీమవరం రూరల్: భీమవరం జిల్లా కేంద్రం కావడం అందరి అదృష్టమని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం జిల్లా కేంద్రంగా ఏర్పడి ఏడాదైన సందర్భంగా ఎంఎల్‌ఎ ఆధ్వర్యంలో మంగవారం భీమవరంలో సంబరాలు చేశారు. ముందుగా సోమేశ్వరస్వామి, మావుళ్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎఎంసి కార్యాలయం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్‌ఎ శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, అందరి సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. 13 జిల్లాలను 26 జిల్లాలుగా ఏర్పాటుచేసి రాజకీయ చరిత్రలోనే జగన్ ఒక సువర్ణ అధ్యాయం సృష్టించారన్నారు. ప్రజలకు కలెక్టరేట్ మరింత అందుబాటులో ఉండేందుకు జిల్లా కలెక్టరేట్‌ను మార్కెట్ యార్డుకు శాశ్వతంగా తరలించేందుకు ప్రభుత్వం జిఒ జారీ చేసిందని, త్వరలోనే మార్కెట్ యార్డుకు కలెక్టరేట్ మారుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, ఎఎంసి మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, కోడె విజయలక్ష్మి పాల్గొన్నారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు.

కవిటంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

పోడూరు: కవిటం గ్రామంలో లాకుల వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోసేనురాజు, ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన మార్గం అందరికీ ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గుంటూరి పెద్దిరాజు, మార్కెట్ యార్డు ఛైర్మన్ చికిలే లావణ్య, ఎంపిపి శబ్బితి సుమంగళి పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మోషేనురాజు

క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సర్రాజు తనయుడు?

ప్రజాశక్తి - కాళ్ల

రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి పాతపాటి శ్రీనివాసరాజును వరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సమాచారం. తాడేపల్లిలో సిఎం క్యాంపు కార్యాలయంలో పాతపాటి సర్రాజు కుమారులు పాతపాటి శ్రీనివాసరాజు (వాసు) పాతపాటి యుగంధర్ వర్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మంగళవారం కలిశారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, మాజీ ఎంఎల్‌ఎ పాతపాటి సర్రాజు ఫిబ్రవరిలో గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. వైఎస్ఆర్ కుటుంబానికి విధేయుడుగా ఉన్న పాతపాటి సర్రాజు తనయుడు పాతపాటి శ్రీనివాసరాజు (వాసు)కు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి వరించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. బుధవారం క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రకటన చేయనున్నట్లు సమాచారం.

తాడేపల్లిలో సిఎంను పాతపాటి సర్రాజు తనయులు శ్రీనివాసరాజు, యుగంధర్ వర్మ

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి : కలెక్టర్

కలెక్టరేట్లో జిల్లా ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం

రానున్న రోజుల్లో అధికారులంతా సమన్వయంతో పట్టుదలతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. జిల్లా ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ ప్రశాంతితో కలిసి సిబ్బంది కేక్‌కట్ చేసి ఆవిర్భావ వేడుక నిర్వహించారు. డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, కార్యాలయం ఎఒ దుర్గాకిషోర్, డిఎల్‌డిఒ అప్పారావు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లా అభివృద్ధికి పట్టుదలతో పనిచేసి కొత్త జిల్లాలో మొదటి ఉద్యోగిగా గుర్తు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, నిజాముద్దీన్ షా, వి.పెద్దిరాజు, పి.జగన్మోహన్, పి..గౌతమి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పది విద్యార్థిని మృతి

ప్రజాశక్తి - తణుకు రూరల్

రోడ్డు ప్రమాదంలో 10వ తరగతి విద్యార్థిని మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. తణుకు రూరల్ పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. ఖండవల్లి గ్రామానికి చెందిన అందే నాగపుష్ప (15) తండ్రి చిన్నప్పుడే చనిపోవడంతో గణపవరం మండలం జల్లి కొమ్మరలో ఉంటున్న తాతయ్య కవల నాగరాజు, మేనమామ వద్ద ఉంటోంది. అయితే సోమవారం పదో తరగతి పరీక్ష రాసి మంగళవారం సెలవు కావడంతో పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో ఉంటున్న తల్లి వద్దకు తాతయ్యతో కలిసి మోటార్ సైకిల్‌పై వస్తోంది. తణుకు మండలం దువ్వ జాతీయ రహదారి వెంకయ్య కాలువ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వాటర్ ట్యాంక్ ఢీ కొట్టడంతో నాగపుష్ప అక్కడికక్కడే మృతిచెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తణుకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి ఆందోళన ఉధృతం

27వ, రోజుకు కలెక్టరేట్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - భీమవరం

ఏపి జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నేటి నుంచి ఆందోళన ఉధృతం చేస్తున్నట్లు భీమవరం కలెక్టర్ ఉద్యోగులు తెలిపారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు చేపట్టిన నిరసన మంగళవారం 27వ రోజుకు చేరింది. దీనిలో భాగంగా ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. గత నెల 9వ తేదీ నుంచి నల్ల రిబ్బన్ ధరించి శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ ఆందోళనను మరింత ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి వై.దుర్గాకిశోర్, సూపరింటెండెంట్ ఎస్.సుబ్రహ్మణ్యం, సిహెచ్.రవికుమార్, నిజాముద్దీన్‌షా, సీనియర్ సహాయకులు వి.వి.పెద్దిరాజు, పి.జగన్నాథ్, జి.కళ్యాణ్ పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతల పేర్లు నమోదు చేయాలి

ప్రజాశక్తి - గణపవరం

ఆశా వర్కర్లు ప్రతినెలా పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో గర్భిణులు, బాలింతల పేర్లు నమోదు చేయాలని పిహెచ్‌సి డాక్టర్ బి.సంతోష్ నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశా డే సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఆశా వర్కర్లు గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా గర్భిణులకు డాక్టర్ కిరణ్మయి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ జాలాది విల్సన్‌బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని పి.పోలవరంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మంగళవారం సర్పంచి కుచ్చర్లపాటి పద్మనాభరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి జయకర జాన్సన్, మండల పశువైద్య అధికారి డాక్టర్ మహేష్‌కుమార్, గోపాలమిత్రులు ఆర్.నరసింహామూర్తి, రామస్వామి పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - పెనుమంట్ర

కోనసీమ జిల్లా బండారులంకలో జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన చేనేత కుటుంబాలకు అఖిల చేనేత ఐక్యవేదిక మంగళవారం సహాయం అందించింది. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సుంకర చినవీర్రాజు బాబు, శిబ్బాల వెంకటరమణ, శిబ్బాల రమేష్ విరాళాలు సేకరించి అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడ సూర్యభాస్కరరావు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ సమయంలో సహాయం చేయడం వెళ్లి గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి రూ.2000 అందజేశారు. అప్పనపల్లి చేనేత నాయకులు పిచ్చుక నర్సింహమూర్తి బియ్యం, లుంగీలు, బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య భాస్కరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా భాస్కరరావు, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కాశిన జయనాథ్, ఉపాధ్యక్షుడు చింతా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పొగతో కమేస్తున్నా పట్టదా!

డంపింగ్ యార్డుపై అధికారులకు తాతాజీ ఫిర్యాదు

ప్రజాశక్తి - పాలకొల్లు

డంపింగ్ యార్డులో చెత్తకు నిప్పు పెట్టడంతో దట్టమైన పొగలు వ్యాపించి పక్కనే ఉన్న 10, 11, 12, 15వ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తాతాజీ డంపింగ్ యార్డును పరిశీలించారు. యార్డు చుట్టు పక్కల ప్రాంతాల్లో పొగ వ్యాపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తాతాజీ తెలిపారు. 2 నెలలుగా సమస్య గురించి చెబుతున్నా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫోన్లో సబ్‌కలెక్టర్, జిల్లా కలెక్టర్‌కు తాతాజీ ఫిర్యాదు చేశారు. ప్లాస్టిక్‌ను తగులబెట్టడం వల్ల ఊపిరితిత్తుల సమస్య ఏర్పడి కేన్సర్ వస్తుందని చెప్పారు. వెంటనే ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని తాతాజీ డిమాండ్ జేశారు. ఈ కార్యక్రమంలో చెన్ను విజయ్, పెచ్చెట్టి కృష్ణాజీ, గంటా నరేష్, పిల్లా శ్రీను, కృష్ణమోహన్, కొండా గణేష్ పాల్గొన్నారు.

పిహెచ్‌ఎన్‌గా ఎలిజిబెత్

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

లంకలకోడేరు పిహెచ్‌సిలో పిహెచ్‌ఎన్‌గా పి.ఎలిజిబెత్ బాధ్యతలు చేపట్టినట్లు డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ తెలిపారు. ఆమె గతంలో ఇదే పిహెచ్‌సిలో ఎన్ఎంగా, హెచ్‌వి పనిచేసి ఉద్యోగోన్నతిపై ఇక్కడే పిహెచ్‌ఎన్‌గా రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ఎలిజిబెత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య జీవన్, డాక్టర్ భవానీప్రసాద్, చేబోలు శ్రీనివాస్, పివి.స్వామి, గుడాల హరిబాబు పాల్గొన్నారు.

బొండాడలో అన్నసమారాధన

ప్రజాశక్తి - కాళ్ల

బొండాడ గ్రామంలో భద్రాద్రి సీతారామచంద్ర స్వామి 30వ వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అన్న సమారాధన నిర్వహించారు. దాతలు, యాత్రికులు, శ్రీరామ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి కందుల వెంకట మల్లికార్జునరావు ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. ఈ అఖండ అన్న సమారాధనకు వివిధ గ్రామాల నుంచి వేల మంది విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మందపాటి వెంకన్న, నందుల నారాయణమూర్తి, ఎం.రాము, మన్నే సోమేశ్వరరావు పాల్గొన్నారు.

గణపవరం: శ్రీరామనవమి ఉత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న రామాలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమంలో గణపవరం పరిసర ప్రాంతాల ప్రజలు 4000 మంది పాల్గొన్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

తల్లమ్మచెరువులో డ్రెయినేజీ సమస్య!

సర్పంచి భర్త తీరుపై గ్రామస్తుల ఆగ్రహం

ప్రజాశక్తి - ఉండి

డ్రెయినేజీ అక్రమ నిర్మాణంపై చినపుల్లేరు గ్రామ పరిధిలోని తల్లమ్మచెరువు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపుల్లేరు గ్రామం తల్లమ్మచెరువులో డ్రెయినేజీ సమస్య మంగళవారం చిలికిచిలికి గాలి వానగా మారింది. ఈ సందర్భంగా తల్లమ్మ చెరువు దళితులు మాట్లాడుతూ సర్పంచి భర్త నియంత పాలన సాగిస్తూ దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారని తెలిపారు. వీధి చివరన ఉన్న ఇంటికి డ్రెయినేజీ పైపులైను ఇచ్చి మొదట్లో ఉన్న సుమారు 15 ఇళ్లకు పైప్‌లైన్ ఇవ్వకుండా వెనుక మార్గం గుండా పైప్‌లైన్ వేయడానికి పూనుకున్నారని తెలిపారు. దీనిపై రెండేళ్లలో విజయవాడ ముఖ్యమంత్రి కార్యాలయంలోనూ, కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని, అధికారులు ప్రజాప్రతినిధులకు నీరుగార్చారని వారు వాపోయారు. దళితులంతా ఐక్యంగా ఉన్న తమ ప్రాంతంలో ఒక వర్గాన్ని ప్రోత్సహించి తమలో తమనే కొట్టుకునేలా సర్పంచి భర్త అరాచకం సృష్టిస్తున్నాడని తల్లమ్మ చెరువు ప్రజలు తెలిపారు. పంచాయతీ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయడం పోయి అధికార అహంకారంతో నిధులను దుర్వినియోగం చేస్తూ ఒక్కరి కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి డ్రెయినేజీ నిర్మించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో దళితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాలకొల్లులో ఉచిత కేన్సర్ వైద్య శిబిరం

పాలకొల్లు: స్థానిక క్షత్రియ కళ్యాణ మండపంలో మహిళలకు సంబంధించి ఉచిత కేన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. వసుధ ఫౌండేషన్, క్షత్రియ సంక్షేమ పరిషత్ ఆర్థిక సాయంతో విజయవాడ మణిపాల్ హాస్పిటల్ సౌజన్యంతో క్యాంపు నిర్వహించారు. శిబిరంలో మెమోగ్రఫీ, ప్యాప్‌స్మియర్, ఇసిజి, షుగర్, బిపి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెన్మెత్స కృష్ణంరాజు, కలిదిండి సూర్య నారాయణరాజు, బంగారమ్మ, డి.వెంకట నర్సింహ రాజు దంపతులను సత్కరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

పాలకోడేరులో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



పెనుమంట్ర : మహిళలకు ఆసరా చెక్కును అందజేస్తున్న ఎంఎల్‌ఎ శ్రీరంగనాథరాజు

మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం

ప్రజాశక్తి - ఆచంట

మహిళల ఆర్థిక సాధికారతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం వల్లూరు, భీమలాపురం, అయోధ్యలంక, కరుగోరుమిల్లి, కందరవల్లి గ్రామాలకు చెందిన డ్వాక్రా గ్రూపుల సభ్యులకు ఆచంట రామేశ్వరస్వామి సత్రంలో, ఆచంట వేమవరం, పెనుమంచిలి గ్రామాలకు చెందిన డ్వాక్రా గ్రూపు మహిళలకు ఆచంట వేమవరం జెడ్‌పి హైస్కూల్లో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 1252 గ్రూపులకు గాను రూ.12,18,85,990 అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అధికారం చేపట్టాక ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచులు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, బోడపాటి బుల్లయ్య, జక్కంశెట్టి చంటి పాల్గొన్నారు.



ఆచంట వేమవరంలో మహిళలకు ఆసరా చెక్కును అందజేస్తున్న ఎంఎల్‌ఎ శ్రీరంగనాథరాజు

మొగల్తూరు: పేరుపాలెం సెంటర్లో బుధవారం నిర్వహించనున్న వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో చీఫ్‌విప్ ముదునూరి ప్రసాద్‌రాజు పాల్గొనున్నారని ఆయన వ్యక్తిగత సహాయకులు తెలిపారు. పేరుపాలెం, కెపి.పాలెం రెవెన్యూ గ్రామాలకు చెందిన స్వయం సహాయ సంఘాల మహిళలకు ఆసరా చెక్కులు పంపిణీ చేయనున్నారు.

పాలకోడేరు : మహిళల అభివృద్ధే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పాలకోడేరులో మండల పరిషత్ అధ్యక్షులు భూపతిరాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు) ఆధ్వర్యంలో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి నరసింహరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 1292 సంఘాలకు చెందిన 12 వేల మందికి లబ్ధి చేకూర్చిన రూ.14 కోట్ల మాన్యువల్ చెక్కును ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు, జెడ్‌పి ఛైర్మన్, నూతన ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిది రోజుల పాటు వైఎస్ఆర్ ఆసరా పండుగ జరుగుతుందని చెప్పారు. కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలు 45 నెలల్లో అమలు చేసినట్లు తెలిపారు. డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు మాట్లాడుతూ టిడిపి మహిళలను అన్ని విధాలా మోసం చేసిందన్నారు. ఎంపిపి చంటిరాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహిళలు ప్రభుత్వానికి అండగా నిలబడి నరసింహరాజు గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రసాదరాజు, కవురు శ్రీనివాస్ అందిస్తున్న సహకారం మరువలేనిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఇంజేటి మరియమ్మ, ఎంపిటిసిలు నాగలక్ష్మి, స్వాతి, సర్పంచుల ఛాంబర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూపతి రాజు వంశీకృష్ణంరాజు, బొల్లా శ్రీనివాస్, ఉప ఎంపిపిలు లక్ష్మీతులసి, నరేష్, నాయకులు దెందుకూరి వెంకటరాజు, చేకూరి నరేంద్రరాజు, శ్రీదేవి, దుండి అశోక్‌బాబు పాల్గొన్నారు.

పెనుమంట్ర: మహిళా సాధికారతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం మాముడూరు, సోమరాజు ఇల్లింద్రపర్రు గ్రామాల్లో ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) అధ్యక్షతన మహిళలకు ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు చేరడం జరుగుతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి డ్వాక్రా మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గూడూరు దేవేంద్రుడు, వనుం సూర్యనారాయణ, ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), వైస్ ఎంపిపి వాసంశెట్టి కిరణ్‌కుమార్, నేతలు పాల్గొన్నారు.

కాళ్ల : వైసిపి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, రాబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు కోరారు. బొండాడలో మూడో విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో 1269 గ్రూపులకు గాను 12728 మంది పొదుపు మహిళలకు రూ.16 కోట్ల 68 లక్షల 47 వేల 917 చెక్కును పివిఎల్ నరసింహరాజు, వైసిపి సీనియర్ నాయకులు గాదిరాజు సుబ్బరాజు అందజేశారు. ఈ సందర్భంగా పివిఎల్ మాట్లాడారు. అనంతరం ఆయన మహిళలతో కలిసి జగన్మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపిపి పి.శిరీష విశ్వనాథరాజు, సొసైటీ అధ్యక్షులు వేగేశ్న జయరామకృష్ణంరాజు, పి.దుర్గా ప్రసాదరాజు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరంరూరల్

పౌష్టికాహారం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం స్థానిక బివి.రాజ్ కళాశాల ఆడిటోరియంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషన్ పక్వాడ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా నామకరణ చేయడం జరిగిందన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడే ఏ ఆహారం తీసుకోవాలనేది ఆలోచన చేస్తారని, ముందుగానే సరైన పౌష్టిక ఆహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ముఖ్యంగా కౌమార దశలో ఉన్న బాలికలు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పిల్లల తల్లులతో మాట్లాడి పౌష్టికాహార కిట్లు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి బి.సుజాతారాణి, డిఎంహెచ్ డి.మహేశ్వరరావు, సిడిపిఒలు బి.ఊర్మిళ, సిహెచ్.ఇందిర, వాణి విజయరత్నం పాల్గొన్నారు.

కొత్త టెండర్ విధానం రద్దు కోరుతూ

గాంధీ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఎపి సీడ్స్ హమాలీ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. పౌర హక్కుల సంఘం నాయకులు కవురు వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు అనుకుల రమేష్ మాట్లాడుతూ కార్మికులపై అధికార జులుం ప్రదర్శించడం దుర్మార్గమన్నారు. కొత్త టెండర్ విధానం రద్దు చేసి కార్మికుల ఉపాధి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి. రామకృష్ణ, జి.త్రిమూర్తులు, సాంబశివరావు, శ్రీహరి, రమణ పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

పాలకొల్లు: పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మార్చిలో నిర్వహించిన తృతీయ సంవత్సరం 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ 238 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 201 మంది 84.4 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. రావూరి కరుణకుమారి 92.3 శాతంతో మొదటి ర్యాంకు సాధించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.కృష్ణ, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

పంచాయతీలకు ఫాగింగ్ యంత్రాల అందజేత

అత్తిలి: పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుకు ఫాగింగ్ యంత్రాలను అందజేస్తున్నట్లు ఎంపిపి మక్కా సూర్యారావు తెలిపారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ వివివి ఎస్.రామారావు ఆధ్వర్యంలో ఫాగింగ్ మిషన్, హైపవర్ టాయిలెట్ క్లీనర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు అడ్డాల జానకి, వైస్ ఎంపిపి సుంకర నాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

తూడు, గుర్రపుడెక్క తొలగించాలని..

చెరువులో దిగి మేడవరం వాసుల నిరసన

ఉండి: పెదపుల్లేరు గ్రామం మేడవరంలోని తాగునీటి చెరువులో తూడు, గుర్రపు డెక్క తొలగించాలని కోరుతూ గ్రామస్తులు చెరువులో దిగి మంగళవారం నిరసన తెలిపారు. పెదపుల్లేరు గ్రామ శివారు మేడవరంలోని తాగునీటి చెరువు తూడు, గుర్రపుడెక్కతో నిండిపోయింది. గ్రామస్తులు ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయింది. దీంతో మంగళశారం పదో వార్డు మెంబర్ వట్టిపులుసు శ్రీనివాస్, రంప నరసింహులు, బోనం పుల్లయ్య, కుచ్చనపల్లి ఏసేబు, బొండాడ రాంబాబు, కొండా నరసింహస్వామి, కొండ కిరణ్ చెరువులో దిగి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న వైసిపి యువ నాయకుడు పాటూరి శ్రీనివాస్ దొరబాబు విషయాన్ని వెంటనే పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సరైన సమాధానం రాకపోవడంతో దొరబాబు, కొంతమంది యువత చెరువులో దిగి నిరసన తెలిపారు. సర్పంచి కరణం పార్వతి భర్త వెంకటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులకు, పాటూరి శ్రీనివాస దొరబాబుకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఫలితం లేకపోయింది. అధికారులు సరైన సమాధానం చెప్పే వరకూ గట్టు పైకి వచ్చే పరిస్థితి లేదని వారు తెలిపారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళి

ప్రజాశక్తి - గణపవరం

బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతిని స్థానిక డిగ్రీ కాలేజీలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ నిర్మలాకుమారి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు, లెక్చరర్లు టి.అక్కిరాజు, కె.స్వరూపరాణి పాల్గొన్నారు.

యువతపైనే రాష్ట్ర భవిష్యత్

మాజీ మంత్రి పితాని సత్యనారాయణ

ప్రజాశక్తి - ఆచంట

యువతపైనే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు, కరుగోరుమిల్లి గ్రామంలో మంగళవారం సర్పంచి అల్లం పద్మావతి సూరిప్రకాష్ రావు అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సభలో పితాని పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే భవిష్యత్తు అంతా యువతపైనే ఆధారపడి ఉందన్నారు. ఈనాడు కక్షపూరిత వాతావరణం జగన్ పాలనలో ఉందన్నారు. వచ్చే ఎన్నికలకు వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు యువత ముందుండాలన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయన్నారు. అనంతరం కరుగోరుమిల్లి గ్రామ అధ్యక్షులుగా ఎల్లమెల్లి ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, మండల అధ్యక్షులు కేతా మీరయ్య పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - మొగల్తూరు

టిడిపి బలోపేతానికి కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు సూచించారు. మొగల్తూరులో మంగళవారం సాయంత్రం ఆయన కార్యాలయం వద్ద మొగల్తూరు గ్రామ పంచాయతీ అధ్యక్షులు బస్వాని ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించిన బూత్ కన్వీనర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి కత్తిమండ ముత్యాలరావు, డొల్లా రత్నంరాజు, కొల్లాటి భోగరాజు పాల్గొన్నారు.

రామాంజనేయులు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - పోడూరు

గత నెల 29న మృతి చెందిన మట్టపర్రు గ్రామానికి చెందిన టిప్పర్ లారీ యజమాని బుద్ధిరెడ్డి రామాంజనేయులు కుటుంబాన్ని వైస్ ఎంపిపి గుబ్బల సత్యనారాయణ, గ్రామ సర్పంచి దొమ్మేటి శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. రామాంజనేయులు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

అన్నా క్యాంటీన్ వద్ద అన్నదానం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన అన్నాక్యాంటీన్‌ను జగన్ తీసివేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు గొర్రెల శ్రీధర్, పరిమి రవికుమార్, కిలపర్తి వెంకటరావు, వాడపల్లి సుబ్బరాజు పాల్గొన్నారు.

ఇద్దరు మోటార్ సైకిళ్ల దొంగల అరెస్టు

45 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని తాడేపల్లిగూడెం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి 36 లక్షల 80 వేల రూపాయలు విలువైన 45 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు ప్రాంతాల్లో ఏలూరు జిల్లా తంగళ్లమూడి గ్రామం శివ గోపాలపురం ప్రాంతానికి చెందిన మొహమ్మద్ ఇక్బాల్ భాష, హనుమాన్ నగర్‌కు చెందిన బాదరవాడ సురేష్ కుమార్ ఈ మోటారు సైకిళ్ల చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, బస్టాండ్లు, బ్యాంకులు వంటి ప్రాంతాలను ఎంచుకుని వీరు మోటార్ సైకిళ్లను దొంగతనం చేస్తున్నారని తెలిపారు. ఈ ఇద్దరిలో మొహమ్మద్ ఇక్బాల్ గతంలో తాడేపల్లిగూడెం, భీమవరం ప్రాంతాల్లో నేరాలకు పాల్పడి జైలు శిక్ష కూడా అనుభవించాడని, ఇక్బాల్ మోటార్ సైకిళ్లు దొంగిలించి సురేష్ కుమార్ ద్వారా అమ్ముతున్నాడని తెలిపారు. మంగళవారం ఉదయం యగర్లపల్లి ఫ్లై ఓవర్ దగ్గర ముద్దాయిలను పట్టుకుని వాటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టణ సిఐ ఎస్‌వివి నాగరాజు, ఎస్ఐలు బోనగిరి రాజు, గరగ జ్యోతీ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ జి.శ్రీను, ఎం.సూర్యచంద్రరావు, కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, బి.రాజేష్, పి.అప్పారావును ఎస్‌పి అభినందించారు. వారికి రివార్డ్ ఇస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పి ఎవి.సుబ్బరాజు, డిఎస్‌పి బి.శ్రీనాథ్, సిఐ నాగరాజు, రూరల్ సిఐ మూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి రవిప్రకాష్

కాలువలో గుర్తు తెలీని మృతదేహం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ప్రధాన కాలువలో దాసరి వంతెన సమీపంలో గుర్తు తెలియని మృతదేహం మంగళవారం కొట్టుకొచ్చింది. మృతుని ఒంపై నల్లటి బనియన్ ఉంది. పోలీసులకు ఎవరూ సమాచారం ఇవ్వలేదు.

ఇద్దరు కోడిపందేల రాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి - పాలకోడేరు

మోగల్లు పంచాయతీ పరిధిలోని గుత్తులవారిపాలెంలో నిర్వహిస్తున్న కోడిపందేలపై ఎస్ఐ నాళం శ్రీనివాసరావు మంగళవారం సిబ్బందితో కలిసి దాడిచేశారు. ఈ దాడిలో ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.2,100 నగదు, కోడి కత్తి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

జెడ్‌పిటిసి సభ్యులు పెద్దిరాజు

ప్రజాశక్తి - పోడూరు

అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించాలని, సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జెడ్‌పిటిసి గుంటూరి పెద్దిరాజు పిలుపునిచ్చారు. ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి పెద్దిరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోనూ జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరైన లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపిపి సుమంగళి సాగర్ మాట్లాడుతూ సర్పంచులు, ఎంపిటిసిలు చెప్పిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపిటిసి పోడూరి నాగరాజారావు మాట్లాడుతూ పోడూరుకు ఆర్‌టిసి బస్ సర్వీసు నడిపాలన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఎం.బలరామరాజు, వైస్ ఎంపిపి ఇందుకూరి సీతారామరాజు, సర్పంచులు పాల్గొన్నారు.

KANAKADURGA
FINAN CE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: ఏలూరురోడ్డు, లక్ష్మీథియేటర్ ఎదురు, జంగారెడ్డి గూడెం.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట,కమల హాస్పిటల్స్ ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, వెంకట్రప్లాజా, కప్పల వెంకన్న సెంటర్, వేల్పూరు రోడ్డు, తణుకు.
-1st ఫ్లోర్, కన్నపురం రోడ్డు, వాసవి కన్యకా పరమేశ్వరి గుడి పక్కన, కొయ్యలగూడెం.
-1st ఫ్లోర్, జెడ్‌ల్యాబ్స్ ఎదురు, ఆర్ఆర్‌పేట, ఏలూరు.
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24.04.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1470.21 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు: డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

పాస్‌పోర్టు పోయినది

నార్కిమిల్లి వెంకటలక్ష్మి, భర్త: దుర్గ ప్రసాద్ అను నేను నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. ఇంటి నుండి ఆచంట వెళుతుండగా నా యొక్క పాస్‌పోర్టు నెంబర్: **P1732700** గల **పాస్‌పోర్టు** ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియచేయగలరు.

నార్కిమిల్లి వెంకటలక్ష్మి
భర్త: దుర్గా ప్రసాద్, డోర్ నెం: 9-53/1,
మాదాసువారి పాలెం, వల్లూరు,
ఆచంట మండలం, ప॥గో॥జిల్లా,
పిన్: 534269. సెల్ : 73308 32954

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

E.P. 19/2023 in O.S. 134/2016

నాంద్ర లక్ష్మి -డిక్రీ హోల్డరు

మరియు

కంచుమర్తి లక్ష్మీ వెంకట నాగలత -జడ్జిమెంటు డెటారు

పై నెంబరులో డిక్రీ వసూలు నిమిత్తం యీక్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **ది. 24-4-2023న పై కోర్టులో ఉదయం గం॥ 10.30 ని॥** లగాయితూ బహిరంగ వేలము వేయబడును. కావున వేలములో పాల్గొనదలచినవారు వచ్చి పాటలో పాల్గొనవచ్చును. పాడుకున్నవారు పాట మొత్తంలో 1/4 వంతు అదేరోజు కోర్టులో డిపాజిట్టు చేయవలెను.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రీ, తాడేపల్లిగూడెం మున్సిపల్ ఏరియా, వార్డు నెంబరు 28, (ప్రస్తుతం 12వ వార్డు) కొబ్బరితోట, ఉత్తరపు పోర్షను ఆర్‌సిసి బిల్డింగు, పూరా చ॥గ॥ 202 లలో డోరు నెంబరు 12-4-18/1, 2 అసెస్‌మెంటు నెంబరు 1080013289, యీక్రింది సరిహద్దుల నడుమ
తూర్పు: కర్రి భాస్కరరావు గారి సరిహద్దు గోడ.
దక్షిణం: నాంద్ర లక్ష్మికి క్రియం చేసిన పోర్షను.
పడమర: ఇసుకపల్లి సీతారామారావు స్థలము.
ఉత్తరం: నంబుల బసవమ్మ మరియు ఇతరుల గోడ.

పై హద్దుల మధ్య చ॥గ॥ 102లలో పూరా చ॥గ॥ 202లో డోరు నెంబరు 12-4-18/1 నెంబరు గల ఆర్‌సిసి బిల్డింగు, తలుపులు, కిటికీలు, కరెంటు సర్వీసు నెంబరు 22213తో సహా.

తాడేపల్లిగూడెం **బి.హెచ్.శేషు**
04-04-23 పిటిషనరు తరపు అడ్వకేటు

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT NUZIVID

E.P. NO. 60/2016 IN ACP NO. 172/2014

Margadarsi Chit Fund (P) Ltd.,
Santosh Nagar Branch, Hyderabad...DHR
And
Mr. T.V.R. Vara Prasad, S/o Krishna Rao, aged 56 years, R/o H.No.1-8-22/1, Flat No. G-2, Sarathi Apartment, North Kamala Nagar, ECIL (P), R.R. District.
(Property Situated at Nuzivid, Eluru Dist.)
... 1st JDR

పై నెంబరు అమలులో 1st JDR తాలూకు ఈ క్రింది తెలిపిన ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 24-4-2023వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు బహిరంగ వేలము జరుగునని తెలియజేయటమైనది. కావున వేలంపాటలో పాల్గొను వారు వేలంపాటలో పాల్గొనవచ్చును.

1st JDR Schedule : Krishna District, Nuzivid Sub Registrar Office వారి యిలాకా నూజివీడు మున్సిపాలిటీ ఏరియాలోని, నూజివీడు మండలం, నూజివీడు గ్రామంలో Agriculture Land Admearuring Ac.0-23, 3/4 Cts or 0.97 Hectors in Survey No.1005/1, Nuzivid ఏరియాలో గల ఖాళీగా వున్న స్థలమునకు హద్దులు.
North : B.Rambabu & E.Rajashekar Land
South : Donka, West : Donka
East : G.Hari Krishna Prasad Land.
Note : (Krishna District, Now present Eluru District)
D.H.R. Value : Rs. 4,00,000/-
Ameena Value Rs. 7,00,000/-
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం వాయిదా : 24-04-2023
ఫరదర్ హియరింగ్ : 01-05-2023

ఇట్లు
శ్రీ ఎం.రమేష్,
అడ్వకేట్, నూజివీడు.